కథ

# మగతోడు

'శినాకిని'

'ఈ పొద్దంటే నాదమునికి నాలు గేసి మిద్దిలు, కయ్యా కాలవ, చేతల్లో నలగరుకూలోళ్ళు వుండారు గానీ, అసలు వోడి బొతుకేందో నాకు తెలీ దా, డొక్కు సైకిలొకటేసుకోని పల్లిల్లో కమ్మరకడ్డీలు, బీడీలు అమ్ము కుంటున్నోడు, వోడి గెతాన్ని గెవనం చేసుకోకుండా నా కూతుర్ని పట్కోని యాందేందో కూసినాడంట'... రానీ చెప్తా ఈ పొద్దు వోడి సంగతి తీరు మోనం చేసేస్తా ...'

పొద్దున్నే దంతకం మొదలేసింది లచ్చుమ్మత్త తీరు బడిగా రచ్చమీద కూసోని. 'యాందత్తే వక్కాకు నమల్తా మరీ తిట్తావుండావు నాదమునిని. రేత్రిరేకదా 'ఎట్ల యినా వోడు బంగారు బిడ్డఒయా నేను పోయినా అమ్మికి .... రేవంత అదరవా అంటివే' అన్నాన్నేను.

'తూ ... వోడి మొకాన కడుగునీళ్ళు బొయ్య, వొడేందిరా నా బిడ్డకు అదరవ్వా తోడు కాని ఔపియ్యాల చెప్పుతో పదారేట్లు కొట్టి కడగాల్సిన నాలుగుముక్కలు కడక్కపోతే, మాయమ్మకు నేను సక్కంగా పుట్టిందాన్నే కాదు' అదిగాదురా సుబ్బరమణ్ణా! వోడికేం తక్కవ చేసినా ఒయా మీ మావ దేశాలు పట్కోని పోయిటా ల్లించి వోడికి సమస్తం నేనే సళ్ళా తాగే బీడీలు కాడ్నించి సిన్మాలు కానీ, గుడ్డలు కాని కడాకు టీఖరుసుల్కి కూడా నేనే అందిచ్చుళ్ళా! నేను కుట్టిపిచ్చేదాకా వోడి మొకానికి పెలికాటను చొక్కకు గెతింటేందా. ఏదో మొగదిక్కు




లేనిదాన్ని కనిపెట్టుకోనుంటాడు గదాని దెగ్గిర్కి తీసిన దాన్కి ఊరూవాడ నేను అవాయి అయినా గానీ వేడికేం లచ్చినంగా పెల్లి చేసుకున్నాడు. ముగ్గురు పిలకాయల్తో నుకంగా వుండాడు. మద్దెలో నేనూ, నా బిడ్డే గదా గబ్బువట్టినాం అఖరికి వేడితో తీర్మానం చేసుకోని నాబొ తుకేందో నేనూ బతకావుంటే రేత్తిరి అమ్మితో యాందేందో కూసినాడంట. అనలు ఎవుడ్నుకోని యాం లాభం మీ మావ నుద్దంగా వుంటే మాకీగెతి వట్టుణ్ణా.

'నువ్వెవ్పుడు పిలగేడివిలే. తిర్పతిలో వుండే మీకు మీ మామ వెంకటనారాయణ యవ్వారాలు యాంతెల న్తయి చిన్న వన్లు చేసినాడా. గుంటకు గుక్కెడు నీళ్ళు తాగి పిచ్చినాడు పొద్దస్తమానం తాగేది బళ్ళారి దాన్తే కులికేది యాంమొందు పెట్టిందో యామో లంజది ఒకరేత్తిరి ఎనిమిది గెంటలవ్పుడు పెళ్ళి కొడుకు మోన్తర రెడీ అయిపోయినాడబయా తెల్లారే తలికి ఆ బళ్ళారిదా న్ని తోడ్కోని మీ మావ లెగిసిపోయినాడని అగుడైపో యింది. ఆ పొద్దు నుంచి ఆ నా బట్ట వుండింది లేన్దీ తెలీలా అమ్మికప్పుడు నాలుగో నెల నంకలోగుడ్డ.

'అందరురూ నన్నే తప్పువట్టినారు. గయ్యాలి ముండతో కావరం చేయలేకనే వేడు వత్తా లేకుండా పోయాడన్నారు. వేళ్ళమ్మోళ్ళయితే మొగుడ్ని పెరక్కతి న్నానని నాతో యవ్వారం చేసినారు కొందురైతే దీన్దగ్గిర యాం తక్కవ లేకపోతే వుంకోదాన్తో లేచి పోయినాడన్నా రు. దీన్దగ్గిర యాం తప్పులేకుంటే బంగారం లాంటి నంసారాన్ని వదులుకుంటాడా అని కూడా కొందురన్నా రు. నత్తి పెమానంగా చెవతావుండా అబయా అప్పటికి నేనే పావం ఎరగను.'

అమ్మిని దెగ్గరి పెట్కోని బొంకులో కూసోనుంటే ఈదిలో వుండే యడపిలకాయిలు బొంకు చుట్టూతా తిరగతా ఎకిరిపోకిరి మాటలతో చెళ్ళా పెడేతావుండే. వోళ్ళు అమ్మిని చదివి పిచ్చుకోని దానికో మంచి దోవచూ పియ్యాక ఆలోచన తప్ప మరొకటి లేదురా అప్పటికి నా మొనునులో. ఒకరోజు పొద్దుగూమాట్లో ఈ నాదముని గోడు సైకి లేనుకోని వచ్చినాడు. అంతకుముందు వోడ్నె వ్పుడు మాడ్లే. ఈ రేత్రిరికి సైకి లీడ్నీ వుండిచ్చుకుంటా రేపొద్దన్నే తీసుకొనిపోతాననిండు. అప్పటికే సైకిల్ని సాల్లో ఒక మూలన పెట్టి దానికి బీగాం వేసుకున్నాడు. 'అబయా నేనులోవలుంటా పోయిదంటే పొద్దన్నే నాతో యవ్వారం చేస్తే బాగుండదన్నాను. అట్నేలే అని వెల్లి పోయినాడు.




నడీరేత్తిరి ఒంటి గెంటవ్పుడు తలుపుకొట్టిన చప్పు డైతే గెనిగింత తెరిచి చూస్తును గదా నాద మునిగోడు వోడితోపాటు ఇద్దురు పోలీసోళ్ళు. తలుపు తెరుసుకోని బయటికి వచ్చినంత వోడి గురించి అడిగినారు పోలీసో ళ్ళు. ఆత్మకూరు బస్టాండ్లో తిరగత వుంటే పట్కోనొచ్చినా రంట బాగాకొట్టినట్టుండారు చెంపలువాచిపోయి ఉండాయి. ముక్కులోంచి నెత్తురొస్తా ఉండది. నాకు తెలిసినోడేలే అని చెప్పినా ఏకాళనున్నారో ఏమో వోడ్ని ఇడిపిచ్చిపోయినారు.

నువ్వుగానీ నేను తెలును అని చెప్పకుంటే ఓసను తోడ్కోని పోయి కుంగా దంచుడే వోళ్ళు, నా ప్రాణం కాపాడినావూ అన్నాడు. ఆరేత్తిరి ఇంట్లో వున్నాడు. అప్పుడు చెప్పకొచ్చినాడు వోడి గో ష్టంతా వోళ్ళది తిర్పతి అమ్మిడుండే వడేమాలపేటని, నలగరన్నదమ్ముల్లో కడుగోటోడ్నని, అమ్మనాయినా పోయినాక ఎవురి దోవ వోళ్ళదయిందని చెప్పకొచ్చినాడు. మెడ్రాను నుంచి పప్పు చెక్కలు, పప్పరమెంట్లు, బుర్ర లు, మురుకులు తెచ్చి బొంకులకేసి బతకత వుంటానని ఈ మద్దనే ఈడికొచ్చి పల్లెల్లో అంగళ్ళకు వేస్తావున్నానని చెప్పినాడు. మనీదిలో బాడిక్కి ఏదైనా కొట్టు దొరికితే ఈడ్నే నరుకులు దింపుకోని పల్లెల్కి వెళ్తానని చెప్పికొటు చూడమనిచెప్పినాడు. నూస్తానని చెప్పినా తెల్లారు జా మున ఐదవ్పుడు వెళ్ళినాడు. ఆ పొద్దుకు ఆ రోజు లారీలో నరుకు తీసుకోని నక్కంగా ఇంటి ముందర్నే ఆపిచ్చి, బొంకులో ఉన్న నాదెగ్గిర్కొచ్చి 'కొట్టు' నూచినా రాని అడిగినాడు 'చూడ్లేదన్నా' అబ్బా నరుకు తీసుకోని వచ్చి నానే పోనీ ఇంట్లోనే ఈ నాలుగు దినాలు ఉండ్నీ ఆ బాడిగేదో నీకే ఇస్తా, ఆమైన కొట్టు దొరికినాక నరుకులు మార్చుకుంటా అన్నాడు.. అనలు మంత్రసాని తనం ఎందుకు వొప్పుకున్నానా అని నా మీద నాకే మండతా ఉన్నా బాడిగిస్తానన్నాడు కదాని వొప్పుకున్నా. నరుకుల న్ని ఇంట్లో పెట్టిచ్చినాడు. రోజు పొద్దన్నే వచ్చే వోడు నరుకులు తీస్కోని పోయేవోడు రేత్తుళ్ళు యాడుండేవో దో తెలియదుగానీ మళ్ళీ పొద్దున్నే ఆరోగెంట రెడీగా ఉండేవోడు. అట్టా వారం దినాలు గెడిసినాయి. ఒకరోజు రేత్తిరి ఎనిమిది తొమ్మిది మద్దెలో తడస్తావచ్చినాడు బయటంతా రొచ్చురొచ్చుగా వానపడతా ఉండాది. చే తిలో ప్లాస్టిక్ నంచుండాది. అమ్మి ముకం చూసి వ్యా పారం చేసేవోడ్నిగదా లాభాలు బాగా వచ్చినై ఏదో నా సంతోసం కోనం అమ్మికి గవును తెచ్చినా, కాదనొద్దు అన్నాడు. ఆ పొద్దు వోడి వినయాలడీగా, మద్దినాలవ్పు డు వల్లిల్లోనే కూడు తినేవోడంట, రేత్తుళ్ళు యాడైనా నాష్టాచేసి అయ్యప్ప దేవాలయంలో పొడుకునే వోడంట. పొద్దన్నే అడ్నీ నీళ్ళు దొడునులు పోనుకోని గుడ్డలది ఉతుక్కునేవోడంట. నాకెందుకనో రొవంత బాధేసింది. బైట వాన తగ్గేటిగా లేదు కూడు తినేసి ఎల్లు అన్నా మద్దినాల చేనుకున్న చేవల పులునుతో కూడు పెట్టినా. అమ్మికు కూడా అనిపిస్తా ఉన్నాడు. ఎట్టి రుకుందో యామోగాని అమ్మిగొంతులో ముల్లు ఇరుకున్నాది. అమ్మి అవసోపాలు వడతావుంటేనా ప్రాణాలు గాల్లో కొట్టకలాడినాయి. అమ్మిని భుజానేనుకోని అంతలావ్వ వాన్లో డాక్టరు దగ్గిర్కి లగుదోలినాడు వొడెనికీడితే నేను వరిగెత్తిన ఇరుగుపొరుగు అమ్మలక్కలు కళ్ళు మిటారి చ్చుకోని చూస్తావుణ్ణారే కాని వొక్కరు గూడా పలకరిచ్చినో ళ్ళేరు. ఎవుడి బిడ్డయితేనేమబయా ఆ రేత్తిని నా బిడ్డను కాపాడ్నాడు, అమ్మికి నుమారైంది గానీ జోరం తగులకునింది గొంతులో పట్టకార బెట్టి కెలికినారు కదా గొంతంతా బూరెమోన్తర వాసింది ఆరేత్తిరంత నాద ముని అమ్మికి సాదవ చేస్తానే ఉన్నాడు.

తెల్లారిజామున వాకిలి ఊడస్తావుంటే 'యాం వొదినా ఆ అరవ్వోడు రేత్తిరంతా ఇంట్లోనే ఉన్నట్టున్నడే అమ్మి మీద సొట్టు పెట్టుకోని 'అనింది వక్కింట్లో బాడిక్కుండే

"ఏమిటీ, నోట్సు రానుకోవూ!" అడిగా డు చరిత్ర మాస్టారు చిట్టిని.

"మా తాతగారి నోట్సు ఉంది మాస్టా రూ! అప్పటికీ ఇప్పటికీ ఒకే చరిత్ర కదా!" బదులిచ్చింది చిట్టి.

కొత్తూరి రాధ [మాణిక్యారం]



కమలమ్మ. దాని బతుక్కు మొగుడుండగానే ముగ్గుర్ని మార్చింది. అయినా నేను పట్టిచ్చుకోలేదు. వారం దినాలక్కాని అమ్మికి ముఖంలో కళరాలేదు. ఈ సందు నాదముని ఎక్కువ భాగం అమ్మిదగ్గరే ఉండేవోడు.

ఈ వారం దినాలుగా బొంకు జోలికి పోలేదు ఆ పొద్దు బొంకు తీసినా 'బీడీ లిస్తాఒక అద్దరూపాయికి' అంటూ వచ్చినాడు అయిపురాజు. బీడీలు తీసుకోని పోయేవాడు నక్కంగా పోకుండా 'ఆ అరవ్వేడ్ని ఉంచుకున్నావట్నే మనోళ్ళు పనికిరాలే అన్నాడు. వోడు నన్నొక తూరి అడిగినోడే. మగుడొదిలేసిన ఆడదాన్ని నలుగురు నాలుగు రకాలుగా ఆడిపోసుకునేవోళ్ళే, ఎవుడన్నా రొవంత తిదరువుగా ఉంటే సగించలేరు. ఆ మాటే వోడితో చెప్పినా మీరంతా అట్టా అనుకుంటే నాదమునిని నేను ఉంచుకోటమే మేలు అన్నా రొవంత కటవుగా.

ఇడిసింది ఈదికి పెద్దని వొళ్లన్నంత పని చేసినాను. దాన్నోట్లో నేరు పెట్టడంకన్నా మూసుకోనుండేదే మేలనుకున్నారంతా. ఆ పొద్దునుంచి నాదముని నాతోనే వున్నాడు. 'వోడి జీవితాన్ని నాశనం చేసినావు కదే అనేవొళ్లు మొహంమీదే. నిజంగానే నేనూ బాధపడేదాన్ని. ఎందుకంటే వోడు నాకన్నా పదేళ్లు చిన్నోడు. ఒకరోజు నాదమునితోనే ఆ మాట అన్నా. 'నాదమునా, మనం అమ్మిడమ్మిడం పదేళ్లు కలుసుణ్ణాం. అమ్మి పెద్దదవత వుండాది. చదువుకునే పిల్లగదా అన్ని గెమనిస్తా వుండాది. రేపు దాన్ని ఒకదోవ చేయాలంటే కష్టం. నా మాటిని నువ్వు పెళ్లి చేసుకొని ఈడ్నుంచి దూరంగా వెళ్లిపో' అన్నాను. ఈ సంగతి జరిగిన వారం దినాలకు 'ఒకమ్మిని చూసినా, నువ్వొప్పుకుంటే ఈడ్నే కావరం పెడ్తా' అన్నాడు. నన్నొదిలి వుండలేనన్నాడు. ఈ ఊళ్లోనే కావరం పెడ్తే మేమిద్దురం మొందు మింగి సస్తామన్నాను. పద్దైదు రోజులు జాపియ్యలేదు. ఒకరోజు చిన్నబజార్లో ఒకదాన్తో రిచ్చలో పోతుణ్ణాడు. నన్ను చూసికూడా చూడనట్టే ఎల్లబారిపోయినాడు. నా మొనును పిండేసిన తడిగుడ్డ మోస్తర అయిపోయింది.


ఇంటికి వచ్చి యాడస్తా కూసోనుంటే నాదముని చిన్నాయన బొంకు దెగ్గిరుండాడని చెప్పింది అమ్మి. ఇంట్లోకి రమ్మని చెప్పన్నాను. పద్దైదు, ఇరవై నిమిసాలకు లోపలకి వచ్చినాడు, మావాళ పిల్లే. వారం దినాలముందు పెళ్లి చేసుకున్నా. రాజేశ్వరి గుడమ్మిత ఇల్లు బాడిక్కి తీసుకుని కావరం పెట్టినా అన్నాడు. నేనేమీ మాట్టాడలేదు. సాల్లో చదవుకుంటున్న అమ్మిని పిల్చి అమ్మిమీద ప్రెమాణం చేసి ఈడకెప్పుడు రానని చెప్పు అన్నాను. అమ్మంటే వోడికి ప్రాణం పెమాణం. చేయకుంటానే ఎల్లిపోయినాడు. ఈ ఏడేళ్ల సందలో సొంతంగా ఇల్లు కొన్నాడు, పల్లెలో కయ్యలు కొన్నాడు. ముగ్గురు పిలకాయల తండ్రయినాడు. వోడు నన్ను మరిచిపోయినాడో ఏమోగానీ నా మనసులో కలుక్కుమని మెదల్తానే వుంటాడు. నా జీవితానికి ఒక మొగతోడు వుండేదని నాకు గవనానికి వచ్చినప్పుడల్లా నాదమునే మనుసులో మెదిలేవోడు. అంతకుముందు వెంకటనారాయణతో నేను కాపురం చేసినానే దానికి గుర్తుగా నావొంటి వాతల్ని చూసుకునేదాన్ని. అమ్మికోసం నా సుకాన్ని వదులుకున్నా. నాదమునితో వచ్చిన నాలుగు కడుపుల్ని కూడా బొప్పాయికాయి తిని పోగొట్టుకున్నా.

చూసినావురా అబయా నేను వోడికి పెళ్లాన్ని కాలేకపోయినా అదట్టుణ్ణీయి. అమ్మికొచ్చే మనవుల్ని ఇళ్లసందుల్లో వోళ్లు దానమ్మ మంచిదిగాదని చెప్పి చెడగొట్టి వున్నెం కట్టుకునేవోళ్లు. ఒకరోజు అమ్మికి నా బొతుకంతా చెప్పినా. మొగుతోడు లేనిదాన్నని నలుగురు నాలుగు రాళ్లేస్తా వుంటే నాదమునిని దెగ్గిర్కి తీసినా అన్చెప్పినా అదీ ఆడపిల్ల కాబట్టి నన్ను ఓదార్చింది. పెద్ద సదువులు చదవతానని, అప్పటిదాకా పెళ్లి మాటెత్తొద్దంది. ఆడొళ్ల సంఘాల మీటింగుల కెళ్లేది, యాడ ఆడదానికి అన్నాయం జరిగినా ఆ సంఘపోళ్లు గొడవ చేసేవోళ్లంట. ఈ సందులో అమ్మికి కలక్టేరాఫీసులో ఉజ్జోగం వచ్చింది. ఒకదినం ఒక పిలగాడ్ని ఇంటికి తోడ్కొని వచ్చింది. "మేమిద్దరం కలుసుండాలనుకుంటున్నాం" అన్నాడు ఆ పిలగాడు. అమ్మికూడా అ మాటే చెప్పింది. ఎప్పుడో తెగిపోతాయో తెలియని పసుపుతాళ్ల ముడులకన్నా ఇట్టా కలిసి వుండటమే మేలని నాకు అనిపించింది.

ఇళ్ల సందల్లో నలుగురు కుమారి లెగిసిపోయిందన్నారు గానీ నిజెం వాళ్లకు తెలీదుగదా. నేనుసరే చెడిపోయిన దాన్నేరా సుబ్బరమణా! నా బిడ్డకూడా చెడిపోయిందేనంట. "అమ్మ చెడింది చాలక కూతుర్ని కూడా తీర్చింది" అన్నాడంట వోడు నాదమునిగోడు. నిజెమే నేను సెడిపోయిన దాన్నియినప్పుడు నన్ను సెడగొట్టినోడు మంచోడెట్ట అయినాడు. 'నా కడుపున పుట్టుంటే నరుకుదును' అన్నాడంట. యామి దానిష్టమొచ్చినోడితే వుండే హక్కు ఆడదానికి లేదా? వోడు పదేళ్లు నాతో కాపురం చేసినాడే. అంటే వోడు మొగోడనా. అసలు వీడ్నిగాదురా అట్టాంటి నీతి రాసిపెట్టినోళ్లను కొట్టాల చెప్పుతో పదారేట్లు. అప్పుడుగాని కొరవొళ్లకు బుద్ధిరాదు.

ముక్కు మొఖం తెలీని వోడితో మూడుముళ్లు వేయించుకోటం కన్నా ఇట్టా లెగిసిపోవడమే మేలని నాకు అనిపిస్తా వుంటది. ఇట్టా మట్టాడతననే మాయమ్మి నాకు అదేదో పేరు పెమినిస్టానో నాష్టానో ఏదో పేరు పెట్టిందిలే. అనలు నాకు తెలవక అడగాతనురా సుబ్బరమణా! 'కట్టుకున్నోడు ఎదవయినా రాసిరంపాన పెట్టినా మే మెందుకు భరించాలి. మా కిష్టమైన బతుకు బతికే హక్కు మాకులేదా. ఇప్పుడు నన్నే తీసుకో. మీ మామ ఎల్లిపోయినాక ఎందరో మళ్లీ పెళ్లి చేసుకుంటామని వచ్చినారు. నా కడుపుకు నేను సంపాదిచ్చుకుంటా. ఓడికింద కుక్కమోస్తరా ఎందుకు బతకాలని నేను అట్నే వద్దనుకుని వుణ్ణా. ఈదల్లో పడితే గబ్బు పడతమని ఎందురు సంసారాల్లో ఆడోళ్లు నలగత వుండారో నాకు తెలుసు. అందుకేరా నాదమునిలాంటోళ్లు నాకేం పేరు పెట్టిన నా బిడ్డకు బతుకిచ్చినా దానికి ఇంత సంపాదన వుండే ఉజ్జోగం వుండది. మొగతోడుకోసం అది ఎవుర్తో వున్నా నా కిష్టమే. దానికి ఎవురు ఏ పేరు పెట్టుకున్నా నా కిష్టమే. మేం మొగోడికి మొగోడి మోస్తర సంపాదిస్తా వుండాంరా. యామంటావురా సుబ్బరమణా అన్నది లచ్చుమ్మత్త.


□



గవర్నమెంట్ హాస్పటల్‌లోని డి.ఎం.వో.గారు ఓ డాక్టరు రాసి పంపిన మరణ ధ్రువపత్రం చూశాడు. అందులో 'మరణమునకు కారణం' అని ఉన్న చోట ఆ డాక్టరు సంతకం కనిపించింది. డి.ఎం.వో. వెంటనే దాన్ని తిప్పి పంపిస్తూ ఓ నోట్ రాశాడు.

'కారణం మీరే అయి ఉండవచ్చు. కానీ వైద్య శాస్త్రానికి సంబంధించిన కారణం కూడా ఏదయినా రాస్తే బావుంటుంది' అని.

- బసవయ్య, పరిగి




"నా ప్రొగ్రెస్ రిపోర్ట్ మీద ఎప్పుడూ వేలి ముద్ర వేస్తారెందుకు?" తండ్రిని అడిగాడు టింకూ.

"తక్కువ మార్కులు తెచ్చుకునే నీలాంటివాడి తండ్రి చదువుకున్నవాడని మీ టీచర్‌కి తెలియటం ఇష్టం లేక!" కోపంగా బదులిచ్చాడు తండ్రి.

కొత్తూరి రాధ [మాణిక్యారం]